క్లుప్తంగా

వాహనాల తనిఖీ



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి వద్ద వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ట్రాలీలు, డీసీఎం, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వాహనాలను, వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీలో సీఐ పుల్యాల కిషన్, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం ఎస్సైలు జక్కుల పరమేష్, నగేష్, మాధవ్, సిబ్బంది పాల్గొన్నారు.

గీసుకొండలో..



గీసుకొండ : మండలంలోని వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారి ఊకల్ క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. మామునూరు ఏసీపీ సతీష్‌బాబు, గీసుకొండ, పర్వతగిరి, మామునూరు, ఏనుమాముల సీఐలు రామకృష్ణ, శ్రీనివాస్, క్రాంతికుమార్, మహేందర్, గీసుకొండ, సంగెం, ఐనవోలు, ఏనుమాముల, పర్వతగిరి, మామునూరు ఎస్సైలు వెంకన్న, శ్వేత, భరత్, నవీన్‌కుమార్, శ్రీకాంత్, వీరభద్రరావు, ప్రమోద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



ఖానాపురం : మండలంలోని పాకాల అటవీ ప్రాంతం నుంచి కొత్తగూడ వెళ్లే దారిలో చిలుకమ్మనగర్ శివారులో ఐదు రోజుల క్రితం పెద్ద చెట్టు రోడ్డుపై కూలిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాధవ్ బుధవారం తమ సిబ్బందితో కలిసి ప్రొక్లెయిన్ సాయంతో చెట్టును తొలగించారు. అలాగే రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో మట్టి పోయించి వాహనదారులు ఇబ్బంది పడకుండా చేశారు. కాగా వాహనదారులు, ప్రయాణికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్ డ్యాంకు మళ్లీ గండి



వర్ధన్నపేట : వర్ధన్నపేట ఆకేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాంకు ఇటీవల కురిసిన వర్షాలకు గండి పడగా దానిని ఇసుక బస్తాలతో తాత్కాలికంగా కట్ట ఏర్పాటు చేశారు. కాగా మూడు రోజులుగా మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో ఆకేరు వాగుకు వరద ప్రవాహంతో ఇసుక బస్తాలతో వేసిన కట్ట తెగిపోయింది. దీంతో వరదనీరు వృథాగా పోతోంది. చెక్ డ్యాంలో నీరు నిలువకుండా పోతుందని ఆకేరు పరివాహక ప్రాంత రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా శాశ్వత మరమ్మతులు చేపట్టి చెక్ డ్యాంలోని నీటిని కాపాడుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

నర్సంపేట : నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టుదలతో నిధుల మంజూరు చేయిస్తున్నారు. అభివృద్ధి అంటే నర్సంపేట ప్రజలకు చూపిస్తానని శపథం చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి హామీ ఇచ్చిన విధంగానే నిధులను తీసుకు వస్తున్నారు. ఇందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం మండలాల పరిధిలో 52కిలో మీటర్ల పరిధిలో 44 రూట్లలో బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు చేయించారు. జీఓ నెంబర్ 242 ద్వారా రూ.39 కోట్లను తీసుకువచ్చి బీటీ రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించేందుకు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

గీసుకొండ : నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం) కింద పని చేసే కాంట్రాక్టు, ఔట్ సోరింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె బుధవారంతో ఏడో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా వరంగల్ నగరంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ఉద్యోగులు మోకాళ్లపై కూర్చుని తమ సమస్యలను పరిష్కరించాలని నినదించారు.

పర్మనెంట్ చేయాలి

పర్వతగిరి : ప్రభుత్వం తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సీఆర్పీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటా..

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : బీఆర్‌ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీల వారు, దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామం నుంచి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను వినియోగించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంచిందని, నియోజకవర్గ ప్రజలు కామన్ సర్వీస్ సెంటర్‌లో ఈ–కేవైసీ చేయించుకొని ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) జిల్లా మేనేజర్ లావణ్య ఆధ్వర్యంలో సంబంధిత పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందించే వైద్య సేవల కవరేజిని పెంచడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈనెల 30వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ ఈ–కేవైసీ పూర్తి చేసుకొని ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, జాఫర్, కాలే రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

‘హామీలు నెరవేర్చి.. ఓట్లు అడగాలి’



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

సంగెం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన తర్వాతనే పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి మళ్లీ ఓట్లు అడగాలని బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన వారందరికీ పరిహారం అందించారా అని ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన వారికి పరిహారమా? పార్టీ కార్యకర్తలకే పరిహారమా అని ప్రశ్నించారు. పంట నష్టపరిహారంలో రైతు సమన్వయ సమితి సభ్యులు చెప్పిన వారికే ఇచ్చారని అర్హులు అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని అంటున్నారని అర్హులకు న్యాయం చేయకపోతే ఊరుకునేది లేదన్నారు. గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి సీసీ రోడ్లు, జీపీ భవనాలు, గృహలక్ష్మి తదితర పథకాలన్నింటికి కేంద్రమే నిధులు ఇస్తున్నప్పటికి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ, బీఆర్‌ఎస్‌లకు అవకాశం ఇచ్చారని ఇపుడు బీజేపీకి ఇస్తే సుస్థిరమైన పాలన అందిస్తామని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి వెంకన్న, నాయకులు శేషాద్రి, రహమతుల్లా, కృష్ణ, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు సీట్లు కేటాయించాలి



వర్ధన్నపేట : బీసీ జనాభా దామాషా ప్రకారం రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలకు అన్ని పార్టీలు బీసీలకు సీట్లు కేటాయించాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్‌ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన దళిత ప్రజా సంఘాల సమావేశానికి మరుపట్ల అంజయ్య అధ్యక్షత వహించారు. ఈనె 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీసీ సింహ గర్జనకు మద్దతు ప్రకటించడమే కాకుండా ప్రత్యక్షంగా అన్ని దళిత సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

‘స్వర్ణ దంపతులను విమర్శించే స్థాయి లేదు’

వర్ధన్నపేట : డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరదరాజేశ్వరావు దంపతులను విమర్శించే స్థాయి పిన్నింటి అనిల్‌రావు, జాటోత్ శ్రీనివాస్‌కు లేదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పార్టీ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కొండేటి శ్రీధర్‌ను సర్పంచ్‌గా, ఎమ్మెల్యేగా గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటారని తెలిపారు. పర్వతగిరి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలమని చెబుకుంటున్న అనిల్‌రావు, శ్రీనివాస్ ఎవరు కొత్తగా వస్తే వారి దగ్గర ప్యాకేజీ మాట్లాడుకుంటారని విమర్శించారు.

జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మేకల రవి

నర్సంపేట : అధిక ధరలను నియంత్రించాలని ఈనెల 8వ తేదీన తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి కోరారు. ఈ మేరకు పట్టణంలోని మాధన్నపేట రోడ్డు సీపీఐ కాలనీలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలను నియంత్రించడంలో విఫలమైందన్నారు. జీఎస్టీ పేరుతో ప్రజలన దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పిందన్నారు. ఇలాంటి విధానాలకు రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం వత్తాసు పలుకుతూ బీజేపీ ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందం చేసుకొని రానున్న రోజుల్లో అధికారంలోకి రావాలని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, గుంపల్లి మునీశ్వర్, గడ్డం యాకయ్య, పాలకవిత, యాకూబ్, పార్థసారధి, నాగరాజు, మంజుల, సతీష్, వడ్లకొండ స్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సెల్‌ఫోన్ అప్పగింత

గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన కోట అన్వేశ్ మే 18న తన మొబైల్ ఫోన్‌ను ప్రయాణంలో పోగొట్టుకున్నాడు. ఈవిషయాన్ని గీసుకొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ ద్వారా ఆచూకి కనుగొని బుధవారం బాధితుడికి గీసుకొండ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ అప్పగించారు. ఇప్పటి వరకు అప్లికేషన్ ద్వారా పోలీస్‌స్టేషన్ పరిధిలో 15సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

‘గృహలక్ష్మి’ ప్రారంభం

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్ ఆధ్వర్యంలో అమ్మ కొమురమ్మమల్లయ్య ఇంటి నిర్మాణ పనులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత సాయిలు, సొసైటీ చైర్మన్ మురహరి రవి, రామయ్య, బీరయ్య, యాదగిరి, సదానందం, వీరస్వామి ఉన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

రాయపర్తి : మండల కేంద్రంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని బుధవారం బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల ఉపాధ్యక్షుడు ఉందాటి సతీష్, ప్రోగ్రాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్నూరి రత్నాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ రోజు 200 మందికి డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ మేళాను నిర్వహిస్తున్నారని ఫోన్ వచ్చిన వారు సకాలంలో వచ్చి వినియోగించుకోవాలని కోరారు.

బొడ్రాయికి ప్రత్యేక పూజలు

ఖానాపురం : మండలంలోని కొత్తూరులో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని సర్పంచ్ భూస రమఅశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో పూజారుల వేద మంత్రోచ్చరణల మధ్య పూజలు చేశారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

యాదాద్రిలో నాచినపల్లి భజన మండలి..

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన భజన మండలి భక్తులు ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రిలో బుధవారం భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మెర కుమారస్వామి, బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, పుట్టపాక రాజేందర్, మేర్గు గోపాల్‌రెడ్డి, మామిడాల మురళి, బండారి ప్రేమలత, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేటకు చెందిన పెండెం సక్కుభాయి ఇటీవల మృతి చెందింది. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండాల మదన్‌కుమార్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు డ్యాగల శ్రీనివాస్, బుర్రి సాగర్, మాసాని రమేష్, అశోక్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో కేంద్రం విఫలం



నర్సంపేట: నిరసన తెలుపుతున్న నాయకులు



దుగ్గొండి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : ధరలు నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం పట్టణ కమిటీ సభ్యుడు కందికొండ రాజు అన్నారు. కేంద్రంలోని మోదీ విధానాలకు వ్యతిరేకంగా అందరూ ఉద్యమించాలన్నారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో 9, 10, 18, 23 వార్డులలో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా నిత్యావసర ధరలను పెంచుతోందన్నారు. కార్పొరేట్ వ్యాపార వర్గానికి మేలు చేసే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో సైతం ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు నాయకులు తాళ్లపెల్లి ప్రవళిక, ఉదయగిరి నాగమణి, నాయకులు లక్క రాజు, వినోద్, యాకలక్ష్మి, మండల రాధిక, కొలువుల ప్రియాంక, అలవాల బాబు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని తహసీల్దార్‌కు వినతి

దుగ్గొండి : పెరుగుతున్న ధరలను నియంత్రించలేని మోదీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు ఈసంపల్లి బాబు అన్నారు. అనంతరం సీపీఎం నాయకులు తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందించారు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రజలను కుల, మతాల పేరిట రెచ్చగొడుతూ ఆదాని సేవలో తరిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బొల్ల సాంబయ్య, వేములపల్లి ఓదేలు, పుచ్చకాయల నర్సింహారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, బోళ్ల కొంరయ్య, పొన్నం రాజు, తాళ్లపెల్లి రవి, కొంగర నర్సింహస్వామి, కోడెం రమేష్, గిన్నె సాంబయ్య, లాసాని రాజేశ్వర్‌రావు, ఇంగిలిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించాలని నిరసన



నల్లబెల్లిలో నిరసన తెలుపుతున్న రైతులు



ఖానాపురం: దబ్బీర్‌పేటలో ప్రశ్నిస్తున్న రైతులు

నల్లబెల్లి : భారీ వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని మండలంలోని నందిగామ, రేలకుంట, రుద్రగూడెం గ్రామాలకు చెందిన రైతులు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిరసన వ్యక్తం చేశారు. పరిహారం మంజూరు చేయకుండా అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి పరమేశ్వర్ ఫోన్‌లో రైతులతో చర్చించారు. సమస్యను పరిష్కరిస్తామని, అర్హులైన రైతులందరికి రెండో విడతలో పరిహారం అందించేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మేడిపల్లి సదయ్య, సుధాకర్, రాజన్నలు మాట్లాడుతూ భారీ వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

రైతుల ఆగ్రహం

ఖానాపురం : పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందకపోవడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల పరిధిలో రైతులకు పరిహారం రాకపోవడంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని దబ్బీర్‌పేటలో ఓ ప్రజాప్రతినిధిని బుధవారం రైతులు నిలదీశారు. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం రాలేదని, తక్కువగా నష్టపోయిన రైతులకు పరిహారం ఎలా వచ్చిందని సదరు ప్రజాప్రతినిధిపై రైతులు ఆగ్రహించారు. సదరు ప్రజాప్రతినిధి రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. అలాగే మండలంలోని ధర్మరావుపేటకు చెందిన రైతులకు పరిహారం రాలేదని అసహనం వ్యక్తం చేశారు. పరిహారం ఇప్పించి తమకు న్యాయం చేయాలని పలువురు రైతులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వద్దకు వెళ్లి గోడు వెళ్లబోసుకున్నారు. న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలపడంతో వెళ్లిపోయారు. అలాగే కలెక్టర్ ప్రావిణ్యకు, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్‌కి సైతం వినతిపత్రాలు అందజేశారు.

కృష్ణాష్టమి వేడుకలు



ఖానాపురం: కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు



చెన్నారావుపేట: వేడుకల్లో కంది గోపాల్‌రెడ్డి

గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్ ప్రగతి ఉన్నత పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీ కృష్ణుడు, సత్యభామ, రుక్మిణి, గోపికల వేషధారణలు వేసి అలరించారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో కృష్ణాష్టమిని పురస్కరించుకొని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణల్లో ఆకట్టుకున్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : త్రైత సిద్ధాంత త్రిమాత ఏకైక గురువు ఆచార్య ప్రబోధ యోగేశ్వర దివ్య ఆశీస్సులతో మండలంలోని రాంతీర్థంలో బుధవారం శ్రీకృష్ణజన్మాష్టమి నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులను అలరించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ శాఖ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి, సర్పంచ్ కలకోటి కిరణ్ భక్తులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో జరిగిన వేడుకలను పాఠశాలల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి



రోడ్డు పనులు పరిశీలిస్తున్న డీఈ రమాదేవి

చెన్నారావుపేట : రోడ్డు విస్తరణ పనులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆర్అండ్‌బీ డీఈ రమాదేవి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో రోడ్డు పనులను ఏఈ సందీప్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. రోడ్డుకిరువైపుల అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించాలన్నారు. వెంటనే స్తంభాలను వేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రోడ్డు పనులు వేగవంతంగా చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కుండె మల్లయ్య, వార్డు సభ్యులు బండి ఉపేందర్, రాసమల్ల సతీష్, శ్రీధర్‌రెడ్డి, నర్సయ్య, గ్రామ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, ఉన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



నెక్కొండ: పోచమ్మ గుడి వద్ద భక్తుల సందడి



పర్వతగిరి: మొక్కులు చెల్లిస్తున్న భక్తులు



చెన్నారావుపేట: పోచమ్మ గుడి వద్ద..



దుగ్గొండిలో..



నల్లబెల్లి: బోనాలతో వెళ్తున్న మహిళలు, నృత్యం చేస్తున్న భక్తుడు

నెక్కొండ : మండల కేంద్రంలో బోనాల పండుగను బుధవారం కనులపండువగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో గ్రామ దేవతలకు పూజలు చేయడం ఆనవాయితీ. అందులో భాగంగా గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, బోనాలు(నైవేద్యం) సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోచమ్మ గుడి వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు మొక్కుకున్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండ, పర్వతగిరి, అనంతారం, గోపనపల్లి, సోమారం, చింతనెక్కొండ గ్రామాల్లో బోనాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ వద్ద మహిళలు ప్రత్యేక బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆయా గ్రామాల మహిళలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : మండలంలోని నల్లబెల్లి, ముచ్చింపుల, బోల్లోనిపల్లి, రుద్రగూడెం, నారక్కపేట, మేడపల్లి, రాంపూర్ తదితర గ్రామాల్లో బుధవారం పోచమ్మ తల్లి బోనాలు వైభవంగా నిర్వహించారు. ఎంపీపీ ఊడుగుల సునీత, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని పలు గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. తిమ్మాపూర్, చింతలపల్లి, కుంటపల్లి తదితర గ్రామంలో బుధవారం బోనాల వేడుకను నిర్వహించారు. గ్రామ దేవత పోచమ్మతల్లికి నైవేద్యం సమర్పించారు.

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి, తిమ్మంపేట, దేశాయిపల్లి, గుడిమహేశ్వరం, వెంకటాపురం గ్రామాలలో బుధవారం బోనాల వేడుక నిర్వహించారు. మహిళలు బోనాలతో వెళ్లి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు.

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాలలో బుధవారం పోచమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠ

రాయపర్తి : ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉండేలా కట్ట మైసమ్మ, పోచమ్మ దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో పోచమ్మ, కట్ట మైసమ్మ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదె హేమలతారవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ చిక్కొండ రజితవీరస్వామి, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బిల్ల సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ ఫలాలు



నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికి సంక్షేమ ఫలాలు సాధ్యమని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 24వ వార్డులో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం మూడోరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలుచేసే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మభాయి, తదితరులు పాల్గొన్నారు.